క్లుప్తంగా

నేడు ఉపాధిహామీ ప్రజావేదిక

అనంతగిరి: ఉపాధిహామీ పనులకు సంబంధించి మంగళవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకు ముందు మండల పరిధి గ్రామాల్లో ఉపాధి పనుల గురించి సామాజిక తనిఖీలు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు జరిగే ప్రజావేదికలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది సకాలంలో పాల్గొనాలని కోరారు.

కొడంగల్ మీదుగా బస్సులు నడపాలి

కొడంగల్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గం కొడంగల్ నుంచి దూర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని స్థానికులు డిమాండ్ చేశారు. ప్రముఖ పుణ్య క్షేత్రాలైన తిరుపతి, షిరిడీ, యాదగిరిగుట్ట, బాసరా, శ్రీశైలం, మంత్రాలయం, వేములవాడ, మహానంది తదితర ప్రాంతాలకు ఇక్కడి నుంచి రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. నెలకు ఒకసారి అన్నా బస్సులు నడిపిస్తే ఈ ప్రాంత భక్తులకు మేలు జరుగుతుందంటున్నారు. గతంలో రవాణా శాఖ మంత్రిగా పనిచేసిన మహేందర్‌రెడ్డి హైదరాబాద్‌కు నాన్‌స్టాప్ బస్సు, వికారాబాద్ జిల్లా కేంద్రానికి పల్లె వెలుగు బస్సులు ప్రారంభించారు. కానీ అవి నాలుగైదు రోజులు నడిచి, ఆ తరువాత కనుమరుగయ్యాయి. ఇక నాటి నుంచి నేటి వరకు వికారాబాద్ జిల్లా కేంద్రానికి నేరుగా బస్సు సౌకర్యం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. సంస్థ అధికారులు స్పందించి, దూర ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు


మీడియాతో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రభు

కుల్కచర్ల: విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసినా, నిబంధనలు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోయేది లేదని చౌడాపూర్ తహసీల్దార్ ప్రభులు, సీడీపీఓ ప్రియదర్శిని హెచ్చరించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఆధార్ కార్డులను పంపిణీ చేయకుండా చెత్తకుప్పలో వేసిన పోస్ట్‌మెన్ నర్సింహులు, అంగన్‌వాడీ కోడిగుడ్లను సంతలో విక్రయించిన పెంటయ్యలపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడికి అండగా నిలిచిన గ్రామస్తులు


బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రామస్తులు

కుల్కచర్ల: భవన నిర్మాణ రంగంలో దినసరి కూలిగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి ఇంటికే పరిమితమైన ఓ కార్మికుడికి గ్రామస్తులు అండగా నిలిచారు. ఒక్కోరూపాయి పోగేసి ఆర్థిక సహాయం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కుల్కచర్ల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన పల్ల బచ్చయ్య రెండు వారాల క్రితం.. పని చేస్తుండగా ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వైద్య చికిత్సకు రూ.4 లక్షల మేర ఖర్చు అయింది. కాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి గ్రామస్తులందరూ కలిసి రూ.65వేల 5వందలను ఆర్థిక సహాయంగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో గోపాల్ యాదవ్, రఘు, తిరుపతయ్య, లక్ష్మయ్య, చెన్నప్ప, కృష్ణయ్య, రాములు, సుదర్శన్ కుమార్, వెంకటయ్య, నగేష్, శేఖర్, చెక్కల కృష్ణయ్య, రవి, బిచ్చయ్య, గోపాల్, నర్సింహులు, గోపాల్, చాకలి నర్సింహులు, వాసు, పల్ల నర్సింహులు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఇంటి పన్ను చెల్లించండి


ఇంటిపన్ను వసూలు చేస్తున్న ఎంపీఓ

యాలాల: ఇప్పటి వరకు ఇంటి పన్ను 25శాతం మేర వసూలు అయ్యాయని ఎంపీఓ యాదయ్య తెలిపారు. సోమవారం మండల పరిధి జుంటుపల్లి, పగిడిపల్లి, అగ్గనూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీఓ ఇంటి పన్ను ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పన్ను సకాలంలో చెల్లించి, గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి వంద శాతం పన్ను వసూలు అయ్యేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పలు పంచాయతీ కార్యదర్శులు సునీల్‌కుమార్, ఉదయ్‌కుమార్, రమాదేవి తదితరులు ఉన్నారు.


పరిగి: దాసాంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి దంపతులు


తాండూరు టౌన్: గోశాల సీతారాముల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి


వికారాబాద్ అర్బన్: రామ మందిరంలో జెడ్పీ చైర్‌పర్సన్ సునితా రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తదితరులు

సర్వం రామమయం

జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన పల్లెలు

అయోధ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో రామనామ జపంతో ఊరూవాడా మార్మోగింది. భక్తజనంతో దేవాలయాలు కిటకిటలాడాయి. ప్రత్యేక పూజాకార్యక్రమాలు, దేవతా మూర్తుల విగ్రహాల శోభాయాత్రలతో సకల జనులు పరవశించిపోయారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో రాముల వారి కల్యాణోత్సవం జరిపించగా.. ఆంజనేయుడి సన్నిధిలో హోమాలు నిర్వహించారు. ప్రార్థణాలయాల ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో అన్నదానం చేశారు. వీధుల్లో జై శ్రీరామ్ అంటూ బైక్‌ర్యాలీలు తీశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేశ సంస్కృతి, కట్టుబాట్లకు రాముడే మూలం అని కొనియాడారు.

-సాక్షి, నెట్‌వర్క్


కొడంగల్: హనుమంతుని వేషధారణ


మోమిన్‌పేట: ఎన్కేపల్లిలో శ్రీరామ శోభాయాత్ర..


పరిగి: పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


వికారాబాద్‌లోని రామాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు


కొడంగల్‌లో రాములోరి కల్యాణోత్సవంలో భక్తులు


దౌల్తాబాద్: విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు


దౌల్తాబాద్: సీతారాములకు అభిషేకం


ధారూరు: ఆంజనేయస్వామి ఆలయంలో


ధారూరులో.. భక్తుల బైక్‌ర్యాలీ


కుల్కచర్ల: తిర్మలాపూర్‌లో విద్యార్థుల ర్యాలీ


కొడంగల్ రూరల్: పెద్దనందిగామలో..


బషీరాబాద్: సీతారాముల కల్యాణం


పెద్దేముల్: మంబాపూర్‌లో రాముడి ఊరేగింపు


పూడూరు: ఎన్కేపల్లిలో సీతారాముల ఊరేగింపు


బంట్వారం: బస్వాపూర్‌లో శోభాయాత్ర


దోమ: ఊటుపల్లిలో..


కొడంగల్ రూరల్: సన్‌సిటీ కాలనీ గాలి పోచమ్మ దేవాలయంలో దీపారాధన


వికారాబాద్ రాఘవేంద్ర స్వామి ఆలయంలో


తాండూరు టౌన్: భద్రప్పగుడి శివాలయంలో రామలింగేశ్వరుని అలంకరణలో పరమ శివుడు


తాండూరు టౌన్‌లో..

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

- మండల విద్యాధికారి వెంకటయ్య
- ఎస్‌ఎంసీ ఎన్నికలపై ఎంఈఓ సమీక్ష

పెద్దేముల్: ఎస్‌ఎంసీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని మండల విద్యాధికారి వెంకటయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రం వనరుల కేంద్రంలో ఈ నెల 29న ప్రభుత్వ పాఠశాలల్లో జరిపే ఎస్‌ఎంసీ ఎన్నికల గురించి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఎన్నికలు ఎలా నిర్వహించాలి, సమావేశం ఎప్పుడు, ఎంత మంది సభ్యులను ఎంపిక చేయాలి, చైర్మన్ ఎన్నిక విధానాన్ని ఎలా చేయాలన్న దానిపై ప్రధానోపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం మాట్లాడారు. మండల పరిధి 60 పాఠశాలల్లో, ప్రతి బడి నుంచి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి, తరువాత చేయి ఎత్తడం ద్వారా కాని, చెప్పడం ద్వారా కాని చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లి తండ్రులు లేదా సంరక్షకుడు ఈ ఎన్నికల్లో అర్హులన్నారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎన్నిక నిర్వహించిన తరువాత కొత్త, చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల ద్వారా మొదటి సమావేశం నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఐదు తరగతులు ఉంటే తరగతికి ముగ్గురు చొప్పున 15 మంది సభ్యులను, 7వ తరగతి వరకు 21 మందిని, 8వ తరగతి వరకు 24 మంది సభ్యులను, ఉన్నత పాఠశాలల్లో 6,7,8 తరగతుల తల్లి తండ్రులతో సభ్యులను ఎన్నుకోవలసి ఉంటుందని వెల్లడించారు. ఎంపీడీఓ లక్ష్మప్ప, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

- చదువుతో పాటు ఆటల్లో రాణించాలి
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న షాద్‌నగర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభ కలిగిన యువకులు ఉన్నారని అన్నారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. టోర్నీ ఫైనల్ మ్యాచ్ సన్‌రైజర్స్, లక్కో సూపర్ జీయన్స్ జట్ల మధ్య జరిగింది. లక్కో సూపర్ జీయన్స్ జట్టు విజయం సాధించింది. విజేత జట్టుకు రూ.25వేలు, రన్నర్ జట్టుకు రూ.15వేల నగదు బహుమతితో పాటుగా ఉత్తమ బ్యాట్స్‌మెన్, బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సీరిస్ ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొంకళ్ల చెన్నయ్య, రాజేందర్‌రెడ్డి, అప్పి, బస్వం, పెంటయ్య, రాజుగౌడ్, ప్రవీణ్, అంజద్‌ఖాన్, కబీర్, మతీన్, మహ్మద్, రవితేజ, మనీష్, నర్సింహ్మా, నరేష్, శేఖర్ పాల్గొన్నారు.

దౌల్తాబాద్ ఎస్ఐగా శ్రీశైలం


శ్రీశైలం యాదవ్

దౌల్తాబాద్: నూతన ఎస్ఐగా శ్రీశైలం యాదవ్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ రమేష్‌కు మార్ వికారాబాద్ వీఆర్‌కు బదిలీకాగా.. హైదరాబాద్ సౌత్‌జోన్‌లో పనిచేస్తున్న శ్రీశైలం.. దౌల్తాబాద్‌కు వచ్చారు. ఈ మేరకు సోమవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

బీఆర్‌ఎస్ నాయకులు అహంకారం వీడాలి

కేశంపేట: బీఆర్‌ఎస్‌ను ప్రజలు ఓడించినా బుద్ధి రావడం లేదని కొత్తూర్, కేశంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ ఎద్దేవాచేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్, నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంరాయన మాట్లాడారు. కొత్తపేట గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సర్పంచ్, ఎంపీటీసీ రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. నాలుగున్నరేళ్లుగా ఎంపీని.. మండలంలో నిర్వహించిన ఏ కార్యక్రమానికి పిలవకుండా ఇప్పుడే ఎందుకు పిలవాల్సి వచ్చిందని మండిపడ్డారు. మండల స్థాయి ప్రజాప్రతినిధులను అవమానించిన బీఆర్‌ఎస్ నాయకులు, అధికారం కోల్పోయిన బుద్ధి మార్చుకోవడం లేదన్నారు. భవనం అసంపూర్తిగానే ఉందని, అధికారుల నుంచి ఎలాంటి అనుమాతులు లేకుండానే ప్రారంభోత్సవం ఎలా చేస్తారని మండిపడ్డారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ది అల్పసంఖ్యాక వర్గానికి చెందిన వాడు కావడంతో బీఆర్‌ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం, శ్రీధర్‌రెడ్డి, తాండ్ర శ్రావణ్‌రెడ్డి, పల్లె ఆనంద్‌కుమార్, రూప్లా నాయక్, రాఘవేందర్‌రావు, సాయిలు, ఉస్మాన్, కరుణాకర్‌రెడ్డి, శివయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌ను అడ్డుకోవడం సిగ్గుచేటు



మన్నెగుడ చౌరస్తాలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

పూడూరు: అస్సాంలో రాహుల్ గాంధీ పర్యటనను బీజేపీ శ్రేణులు అడ్డుకోవడం సిగ్గుచేటని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిలు మండిపడ్డారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అస్సాం రాష్ట్రం నాగావ్‌లో శంకర్‌దేవ్ ఆలయానికి వెళ్తున్న రాహుల్‌ను ఆ కార్యకర్తలు అడ్డుకున్నారని మండిపడ్డారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ.. దేవుళ్లను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం సరైందికాదని హితవు పలికారు. దేశంలోని ప్రతిపౌరుడు రాముడు భక్తుడేనని, అలాంటిది రాహుల్ దేవాలయానికి వెళ్తుంటే అడ్డుకోవడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. రాహుల్‌ను అడ్డుకుంటే సహించేంది లేదని, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం మన్నెగుడ చౌరస్తాలో అస్సాం సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్, జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, అజీంపటేల్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం


అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం సభ్యులు

పరిగి: ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని జాతీయ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ రంగారెడ్డి జిల్లా టీం లీడర్ సుంచు లింగయ్య అన్నారు. సోమవారం పరిగి పట్టణం బస్టాండ్, మార్కెట్ యార్డ్‌లో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, రంగారెడ్డి జిల్లా సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై కళాజాత బృందంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎయిడ్స్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవగాహన లేకపోవడం వలన యువత ఈ మహమ్మారి బారిన పడి, జీవితాలను నాశనం చేసుకుంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎయిడ్స్ సోకిన వారిని చులకనగా చూడవద్దని, వారి పట్ల ప్రేమను చూపాలని కోరారు. ఎయిడ్స్, హెచ్ఐవీ వ్యాధి సోకిందన్న అనుమానం ఎవరికైనా ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించి, పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీం సభ్యులు శివప్రసాద్, రామిరెడ్డి, బేగరి రాములు, సుధ, దివ్య, దిశ ఎన్జీఓ ప్రతినిధులు కళావతి, యాదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.